ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక


**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 301 | పేజీలు: 6 | వెల: రూ.3/- | సోమవారం 9 ఫిబ్రవరి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



### మలేషియా పర్యటనలో
## ప్రధాని మోదీకి అరుదైన గౌరవ వందనం!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం)**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల మలేషియా పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. ఆదివారం (ఫిబ్రవరి 08) ఆయన పర్యటనలో రెండవ రోజు కౌలాలంపూర్‌లో, ప్రధానమంత్రి మోదీ మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం, మంత్రులు, రెండు దేశాల ప్రతినిధులతో పెర్దానా పుత్ర భవనంలో సమావేశమయ్యారు. అంతకుముందు ప్రధాని మోదీకి గౌరవ గార్డుతో స్వాగతం పలికారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల మలేషియా పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. ఆదివారం (ఫిబ్రవరి 08) ఆయన పర్యటనలో రెండవ రోజు కౌలాలంపూర్‌లో, ప్రధానమంత్రి మోదీ మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం, మంత్రులు, రెండు దేశాల ప్రతినిధులతో పెర్దానా పుత్ర భవనంలో సమావేశమయ్యారు. అంతకుముందు ప్రధాని మోదీకి గౌరవ గార్డుతో స్వాగతం పలికారు. తన పర్యటన మొదటి రోజున, ప్రధాని మోదీ రెండు దేశాల మధ్య ఉమ్మడి విలువలు, పెరుగుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని తెలియజేస్తుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, "మీరు నన్ను, నా ప్రతినిధి బృందాన్ని స్వాగతించిన తీరుకు, ఈ కొన్ని గంటల్లో సాంప్రదాయ ఆచారాలను పక్కనపెట్టి మలేషియా జీవితాన్ని చాలా అందంగా ప్రదర్శించిన ..మిగతా 2లో

# జిల్లాలను మార్చే ఆలోచన లేదు
## తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దు

**బిఆర్ఎస్ బిజెపి బొమ్మ బొరుసు .. సింగరేణి కార్మికులకు అండగా ఉంటాం**

**గోదావరి పుష్కరాలకు నాలుగు వేల కోట్లు ఖర్చు చేస్తాం**

**బాసర నుండి భద్రాచలం వరకు ఆలయాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతాం**

**భూపాలపల్లి ప్రగతి బాట కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**భూపాలపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం)**


రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న జిల్లాలను మార్చే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్పష్టంగా ప్రకటించారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మునిసిపల్ ఎన్నికలవేళ,విపక్షాలు పనిగట్టుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లాను రద్దు చేస్తున్నట్లు ప్రచార చేయడం పట్ల ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా ముఖ్యమంత్రి పై విధంగా స్పందించారు. సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో ఉన్న భూపాలపల్లి జిల్లాను మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటులో సింగరేణి కార్మికులు కీలకంగా వ్యవహరించారని ఈ ప్రభుత్వమే సింగరేణి కార్మికులదని వారిని ఎన్నికలవేళ ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. పదేళ్ల బిఆర్ఎస్, 12 ఏళ్ల బిజెపి పనులలో ఈ ప్రాంతం ఏ మాత్రం అభివృద్ధికి నోచుకోలేదని సీఎం వివరించారు. బిఆర్ఎస్ బిజెపి బొమ్మ లాంటివని బిల్లా రంగలాగా పోల్చుకోవచ్చని ఎద్దేవ చేశారు. తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమంలో ఉమ్మడి వరంగల్ ప్రాంతం ఎంతో చైతన్యవంతంతో పనిచేసి తెలంగాణ కల సహకారానికి చేయూత నిచ్చిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు ..మిగతా 2లో

# ఫోరెన్సిక్ ల్యాబ్ లో అగ్నిప్రమాదం రేవంత్ పనే
### ఓటుకు నోటు ఆధారాలను రూపుమాపేందుకే నాటకం.. ఫోరెన్సిక్ ల్యాబ్ ప్రమాదంపై కేటీఆర్ వ్యాఖ్యలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ లో జరిగిన అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఫోరెన్సిక్ ల్యాబ్ లో అగ్నిప్రమాదం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనే అన్నారు. ఓటుకు నోటు కేసు నుంచి తప్పించుకోవడానికే ఇలా చేశారని అనుమానం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో అందరూ బిజీగా ఉన్నారు. ఇదే అదునుగా భావించి కుట్ర చేశారని కేటీఆర్ ఆరోపించారు. పక్కా ప్లాన్‌తో ఆధారాలు మాయం చేశారని మండిపడ్డారు. తాను తప్పించుకోవడానికి మిగతా కేసులకు సంబంధించిన ఆధారాలు కూడా దెబ్బతినేలా ఆగ్రహం వ్యక్తం చేశారు. అగ్నిప్రమాద ఘటనపై ఎఫ్ ఎస్ ఎల్ డైరెక్టర్ తూతూమంత్రంగా వివరణ ఇచ్చారని విమర్శించారు. అగ్ని ప్రమాద ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మూడు అంతస్థుల భవనంలో మంటలను ఆర్పేందుకు మూడు గంటల సమయం పడుతుందా అని ప్రశ్నించారు. దాంతో పాటు ప్రమాద సమయంలో డ్యూటీలో కూడా ఎవరూ లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని అన్నారు. స్వయంగా సీఎం చేతిలో ఉన్న ..మిగతా 2లో



## సైబర్ నేరగాళ్లపై ఉక్కుపాదం
### ఏడు రాష్ట్రాల్లో 37 మంది అరెస్టు
### రూ. 65 కోట్ల లావాదేవీల గుట్టురట్టు

2




## మంచు విష్ణుకు నోటీసులు
### విద్యార్థి నేతల కిడ్నాప్ కేసులో తాఖీదులు
### 3 రోజుల్లో విచారణకు రావాలని పిలుపు
### తర్వాత వస్తానని పోలీసులకు సమాచారం

**హైదరాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం)**

హీరో మంచు విష్ణుకు బిగ్ షాక్ తగిలింది. విద్యార్థి సంఘ నేతల కిడ్నాప్ కేసులో ఆయనకు తిరుచానూరు పోలీసులు నోటీసులు జారీ చేశారు. 3 రోజుల్లోగా పీఎస్ వద్ద హాజరు కావాలని పేర్కొన్నారు. ఈ నోటీసులపై విష్ణు మంచు రియాక్ట్ అయ్యారు. వ్యక్తిగత కారణాల వల్ల ఈ నెల 15 వరకూ అందుబాటులో ఉండదని... ఆ తర్వాత వస్తానని పోలీసులకు సమాధానం ..మిగతా 2లో

## ఆర్ఎస్ఎస్ పదవికి ఎన్నికలు ఉండవు
### సంఘ్ ఆదేశిస్తే వైదొలగేందుకు సిద్ధం
### రిటైర్మెంట్‌పై ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం)**

తన రిటైర్మెంట్‌పై ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. వయసుతో సంబంధం లేకుండా పనిని కొనసాగించాలని సంఘ్ తనను కోరిందన్నారు. ఒకవేళ దిగిపోవాలని ఆదేశిస్తే వైదొలగేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ముంబయిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ మేరకు మాట్లాడారు. ఆరెస్సెస్ చరిత్రలో ఇంతవరకు ఎవరినైనా పదవీ విరమణ చేయించాల్సిన పరిస్థితి రాలేదన్నారు. "ఆరెస్సెస్ చీఫ్ పదవికి ఎన్నికలు ఉండవు. రీజినల్, డివిజనల్ అధిపతులు సర్‌సంఘ్ చాలక్‌ను నియమిస్తారు. సాధారణంగా 75 ఏళ్లు నిండిన తర్వాత ఎలాంటి పదవిలో లేకుండా పని చేయాలంటారు. నాకు 75 ఏళ్లు నిండాయి. ఈ విషయాన్ని సంఘ్‌కు తెలియజేశాను. కానీ యథావిధిగా కొనసాగాలని కోరింది. పదవి నుంచి వైదొలగాలని ఎప్పుడు కోరినా సిద్ధంగా ఉన్నాను. కానీ, పని నుంచి మాత్రం ఎప్పటికీ విరమణ ఉండదు" అని భాగవత్ చెప్పారు. చివరి రక్తపు బొట్టు వరకు స్వయంసేవకుల ..మిగతా 2లో

## కల్తీ నిజమే.. నా పాత్ర లేదు
### కొందరు వ్యక్తులు, అధికారులే కారణం
### ఢిల్లీలో టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం)**



తిరుమల లడ్డులో కల్తీ జరిగింది వాస్తమేనని అందులో చాలా మంది వ్యక్తులు, అధికారుల ప్రమేయం ఉందని నాటి పాలక మండలి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి చెప్పటం చర్చనీయాంశమైంది. నెయ్యిని రసాయనాలతో కల్తీ చేసినట్టు సిట్ చెప్పిందే తప్ప జంతు కొవ్వులు, చేప నూనె కలిసినట్టు ఎక్కడా చెప్పలేదని అడ్డగోలుగా బుకాయిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 'నెయ్యి కల్తీ జరిగింది. పామాయిల్, పామ్‌కెర్నల్ ఆయిల్, కొన్ని ఇతర పదార్థాలతో నెయ్యి కల్తీ చేశారని సిట్ నివేదికలో ..మిగతా 2లో

# సైబర్ నేరగాళ్లపై ఉక్కుపాదం

## ఏడు రాష్ట్రాల్లో 37 మంది అరెస్టు


## రూ. 65 కోట్ల లావాదేవీల గుట్టురట్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం)**

ప్రజల నుంచి వివిధ మార్గాల్లో అక్రమంగా నగదు చోరీ చేస్తున్న సైబర్ నేరగాళ్లపై హైదరాబాద్ నగర పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఈ ఏడాది ప్రారంభం నుంచి అంటే.. జనవరి నుంచి నగర పోలీసులు ప్రత్యేక ఆపరేషన్లు చేపట్టారు. ఈ నేరాలకు పాల్పడుతున్న ఏడు రాష్ట్రాలకు చెందిన 37 మంది నిందితులను అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం 26 కీలక సైబర్ క్రైమ్ కేసులను పోలీసులు ఛేదించారు. ఒక్క జనవరిలోనే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో 117 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆ జాబితాలో ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు 15, డిజిటల్ అరెస్ట్ 2, సోషల్ మీడియా 4, బిజినెస్, గేమింగ్, జాబ్ ఫ్రాడ్స్‌కు సంబంధించి 5 కేసులు ఉన్నాయి. ఇక నగర పోలీసుల సత్వర చర్యలతో రూ.71.91 లక్షల రిఫండ్‌ను బాధితులకు అందజేశారు. ఈ ఆపరేషన్ ద్వారా రూ.65 కోట్ల లావాదేవీల గుట్టురట్టు అయినట్లు సమాచారం. అలాగే సైబర్ క్రైమ్ కేసుల్లో అరెస్టయిన నిందితులకు దేశవ్యాప్తంగా 85 కేసులతో సంబంధముందని నగర పోలీసులు గుర్తించారు. అంటే నిందితుల బ్యాంక్ ఖాతాల్లో రూ.65 కోట్ల మేర భారీ



లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. నిందితుల వద్ద నుంచి 26 మొబైల్ ఫోన్లు, 79 సిమ్ కార్డులు, 62 డెబిట్ కార్డులు, 57 చెక్ బుక్స్‌తోపాటు భారీగా ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం చేసుకుని పోలీసులు సీజ్ చేశారు. ఈ సైబర్ ఆపరేషన్‌లో కీలకమైన మ్యాట్రిమోనీ ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ కేసును సైతం నగర పోలీసులు ఛేదించారు. యూకే ఇంజనీర్‌గా నటించి బాధితుడి నుంచి రూ.11.20 లక్షలు మహిళా నిందితురాలు కొట్టేసినట్లు పోలీసులు గుర్తించారు. మరోవైపు జనవరిలో సీ మిత్ర ద్వారా 315 ఎఫ్ఐఆర్‌లు పోలీసులు నమోదు చేశారు. మరో 13 మంది నిందితుల అరెస్ట్ చేసి.. వారి వద్ద నుంచి రూ.10.65 లక్షలను హైదరాబాద్ నగర పోలీసులు రికవరీ చేశారు.



## మలేషియా పర్యటనలో

# ప్రధాని మోదీకి అరుదైన గౌరవ వందనం!

మొదటి పేజీ తరువాయి...

తీరుకు హృదయపూర్వక ధన్యవాదాలు." "మీరు నిర్వహించిన అద్భుతమైన విధానం ఎల్లప్పుడూ మా జ్ఞాపకాలలో నిలిచి ఉంటుంది" అని ప్రధాని మోదీ అన్నారు. "దీనికి, నేను మీకు హృదయపూర్వక, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని ఆయన అన్నారు.

అంతకుముందు కౌలాలంపూర్‌లో వేలాది మంది భారతీయ సమాజ సభ్యులను ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడారు. భారతదేశం-మలేషియా సంబంధాలు నమ్మకం, సంస్కృతి, ఆర్థిక ఆశయాల ద్వారా నడిచే కొత్త యుగంలోకి ప్రవేశిస్తున్నాయని అన్నారు. భారతీయ ప్రవాసులను సజీవ వారధిగా ఆయన అభివర్ణించారు. శతాబ్దాల నాటి తమిళ మూలాలు, ఉమ్మడి సంప్రదాయాలు, సాంస్కృతిక కొనసాగింపును ఆయన జరుపుకున్నారు. మలేషియా ప్రధాన మంత్రి అన్వర్ ఇబ్రహీంను ఆయన ప్రశంసించారు.

మలేషియా పర్యటనలో ద్వైపాక్షిక సహకారానికి మార్గనిర్దేశం చేసే ×వీూాజు ఫ్రేమ్‌వర్క్‌ను ప్రధాని మోదీ ఆవిష్కరించారు. వాణిజ్యం, స్టార్టప్‌ల నుండి రక్షణ, సాంకేతికత వరకు, భారతదేశ పురోగతి మలేషియా విజయంతో విడదీయరానిదని మోదీ అభివర్ణించారు. 800 మందికి పైగా నృత్యకారులు ప్రదర్శించిన ఈ రికార్డు స్థాయి సాంస్కృతిక ప్రదర్శన రాబోయే సంవత్సరాల్లో గుర్తుండిపోతుందని ప్రధానమంత్రి సాంస్కృతిక ప్రదర్శనను ప్రశంసించారు. కళాకారులందరికీ ఆయన అభినందనలు తెలిపారు.

మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం, తాను ప్రధానమంత్రి కాకముందు నుండే స్నేహితులమని నరేంద్ర మోదీ అన్నారు. ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం సంస్కరణలపై దృష్టి పెట్టడం, ఆయన అద్భుతమైన అవగాహన, ఆసియాన్ 2025కు ఆయన సమర్థ అధ్యక్షత వహించడం పట్ల ఆయన ప్రశంసలు కురిపించారు.

గత సంవత్సరం మలేషియాలో జరిగిన ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి హాజరుకాని ప్రధాని మోదీ, త్వరలో మలేషియాను సందర్శిస్తానని హామీ ఇచ్చానని, ఆ వాగ్దానాన్ని నెరవేర్చుకున్నానని అన్నారు. 2026లో ఇది తన తొలి విదేశీ పర్యటన అని ఆయన పేర్కొన్నారు. పండుగల సమయంలో సమాజంతో ఉండటం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. సంక్రాంతి, పొంగల్, తైపూసం పండుగలను అందరూ ఎంతో ఆనందంగా జరుపుకుంటారని ఆశిస్తున్నానని ప్రధానమంత్రి అన్నారు. శివరాత్రి వస్తోందని, ఆ తర్వాత రంజాన్ ప్రారంభం, హరిరాయ వేడుకలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. అందరికీ ఆనందం, మంచి ఆరోగ్యం కావాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు.

## తోషఖానా కేసులో..

# ఇమ్రాన్‌ఖాన్‌కు 17 ఏళ్ల జైలు శిక్ష

**ఇస్లామాబాద్ ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం)**

పలు కేసుల్లో దోషిగా తేలి జైలులో ఉన్న ఇమ్రాన్ ఖాన్ ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో విచారణకు రానున్న పిటిషన్లు. పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు న్యాయస్థానంలో మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. తీవ్ర సంచలనం సృష్టించిన తోషఖానా-2 అవినీతి కేసులో ఆయనకు, ఆయన భార్య బుష్రా బీబీకి ప్రత్యేక కోర్టు 17 ఏళ్ల చొప్పున కఠిన కారాగార శిక్ష విధించింది. అధికారంలో ఉన్నప్పుడు సౌదీ ప్రభుత్వం నుంచి అందిన ఖరీదైన బహుమ తులను ప్రభుత్వ ఖజానాలో జమ చేయకుండా, తక్కువ ధరకు అక్రమంగా సొంతం చేసుకున్నారన్న ఆరోపణలు ఈ కేసులో రుజువయ్యాయి. రావల్పిండిలోని అడియాలా జైలులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి షారుఖ్ అర్జుమంద్ ఈ తీర్పును వెలువరించారు. నేరపూరిత విశ్వాసఘాతుకానికి పాల్పడినందుకు 10 ఏళ్లు, అవినీతి నిరోధక చట్టం కింద మరో 7 ఏళ్ల జైలు శిక్షను ఖరారు చేశారు. దీంతో పాటు ఇద్దరికీ చెరో రూ. 1.64 కోట్ల జరిమానా కూడా విధించారు. ఇమ్రాన్ ఖాన్ వయసు, బుష్రా బీబీ మహిళ కావడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని కాస్త తక్కువ శిక్ష విధించినట్లు తీర్పులో పేర్కొన్నారు. 2022 ఏప్రిల్‌లో అధికారం కోల్పోయినప్పటి నుంచి 73 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్ డజన్ల కొద్దీ కేసులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. 2023 ఆగస్టు నుంచి ఆయన అడియాలా జైలులోనే ఉంటున్నారు. ఈ తాజా తీర్పుతో ఆయనపై ఉన్న కేసుల సంఖ్య, శిక్షల కాలం మరింత పెరిగింది. ఇదిలా ఉండగా, ఈ శిక్షతో పాటు ఇతర కేసులకు సంబంధించి దాఖలైన 13 పిటిషన్లను ఫిబ్రవరి 9న విచారించేందుకు పాకిస్థాన్ సుప్రీంకోర్టు నిర్ణయించింది. ఈ తీర్పును హైకోర్టులో సవాలు చేసేందుకు ఇమ్రాన్ దంపతులకు అవకాశం ఉంది.

# కల్తీ నిజమే.. నా పాత్ర లేదు

మొదటి పేజీ తరువాయి...

తెలిపింది. కల్తీ నెయ్యి సరఫరాలో చాలా మంది వ్యక్తులు, కొందరు అధికారుల ప్రమేయం ఉందని, బయటి వ్యక్తుల (థర్డ్ పర్సన్స్) పాత్ర ఉందని చెప్పింది. వారి పేర్లు ఛార్జిషీట్‌లో ప్రస్తావించింది' - ఢిల్లీలో విలేకర్లతో, ఒక ఇంగ్లిష్ ఛానల్‌తోనూ మాట్లాడుతూ వైవీ సుబ్బారెడ్డి చేసిన వ్యాఖ్యలివి. తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ చేసి అడ్డంగా బుక్ అయినా నాటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మహా అపచారానికి పశ్చాత్తాపడకుండా బుకాయిస్తున్న తీరు విస్మయానికి గురి చేస్తోంది. నిబంధనలు సడలించి నాణ్యత పెంచామని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. నిబంధనలు సడలించాకే భోలేబాబా డెయిరీ నకిలీ నెయ్యిని లక్షల కిలోలు సరఫరా చేసింది. సీ.ఎఫ్.టీ.ఆర్.ఐ నివేదికను తాను తొక్కిపెట్టానని ఘోరమైన అభియోగం చేస్తున్నారంటూ వైవీ సుబ్బారెడ్డి బుకాయిస్తున్నారు. నెయ్యి నాణ్యతపై నిజంగా సుబ్బారెడ్డికి శ్రద్ధే ఉన్నప్పుడు సీ.ఎఫ్.టీ.ఆర్.ఐకి పంపిన శాంపిళ్ల పరిస్థితేంటని అధికారుల్ని అడగకపోవటం ఏమిటనే ప్రశ్న తలెత్తుతుంది.

## 'ఓటుకు నోటు' కేసు ఆధారాలు

# సురక్షితం

### కాలిపోయాయన్నది అసత్యం

### హైదరాబాద్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం

### సాక్ష్యాలన్నీ 2021లోనే

### కోర్టుకు ఇచ్చామన్న డైరెక్టర్ శిఖా గోయల్

### ఫోన్ ట్యాపింగ్ కేసు మెటీరియల్స్ కూడా సురక్షితం

**హైదరాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం)**




హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (ఎఫ్ఎస్ఎల్)లో శనివారం ఉదయం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో, గతంలో సంచలనం సృష్టించిన 'ఓటుకు నోటు ఫోన్ ట్యాపింగ్' కేసులకు సంబంధించిన కీలక ఆధారాలు కాలిపోయాయంటూ సోషల్ మీడియాలో, కొన్ని మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారాన్ని ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ శిఖా గోయల్ తీవ్రంగా ఖండించారు. కీలక కేసులకు సంబంధించిన ఆధారాలన్నీ సురక్షితంగా ఉన్నాయని, ఎలాంటి డేటా నష్టం జరగలేదని ఆమె స్పష్టం చేశారు. శనివారం ఉదయం 10:08 గంటల సమయంలో ల్యాబ్ కార్యాలయంలోని సీజ్డ్ ప్రాపర్టీస్ విభాగంలో మంటలు చెలరేగాయి. అక్కడి సిబ్బంది గమనించి వెంటనే అప్రమత్త మైనప్పటికీ, మంటలు వేగంగా ల్యాబ్‌తో పాటు శిక్షణా కేంద్రానికి వ్యాపించాయి. ఈ ప్రమాదంలో కొన్ని అనాలసిస్ డాక్యుమెంట్ ఫైళ్లు మాత్రమే దగ్ధమయ్యాయని, వాటిని కూడా రికవరీ చేసే ప్రక్రియ కొనసాగుతోందని శిఖా గోయల్ వివరించారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని, ప్రాణనష్టం జరగలేదని తెలిపారు. ముఖ్యంగా, తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు రేపిన 2015 నాటి 'ఓటుకు నోటు' కేసుకు సంబంధించిన ఆధారాలు ధ్వంసమయ్యాయని వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని ఆమె తేల్చిచెప్పారు. ఆ కేసుకు సంబంధించిన 16 మెటీరియల్ ఆబ్జెక్టులను 2015లోనే స్వీకరించి, పరీక్షించిన తర్వాత 2021 మార్చిలోనే ఏసీబీ కోర్టుకు తిరిగి సమర్పించామని స్పష్టం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు ఈ కేసుకు సంబంధించిన ఒక్క ఆధారం కూడా ఎఫ్ఎస్ఎల్‌లో లేదని ఆమె తెలిపారు. అదేవిధంగా, ఇటీవలి ఫోన్ ట్యాపింగ్ కేసుకు పంజాగుట్ట పీఎస్ క్రైమ్ నెం. 243/2024 సంబంధించి మార్చి 2024 నుంచి జనవరి 2026 మధ్య అందిన 132 మెటీరియల్ ఆబ్జెక్టులను పూర్తిగా పరిశీలించామని, వాటన్నింటినీ సురక్షితంగా వెలికితీశామని గోయల్ చెప్పారు. వాటి నివేదికలు ఇప్పటికే కొన్ని కోర్టుకు సమర్పించగా, మరికొన్ని సిద్ధమవుతున్నాయని అన్నారు. ఒకవేళ ఏవైనా డాక్యుమెంట్లు కాలిపోయినా, వాటి డేటాను తిరిగి పొందే సాంకేతిక సామర్థ్యం తమ బృందానికి ఉందని, ఆధారాల భద్రత విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉంటామని ఆమె హామీ ఇచ్చారు. ల్యాబ్‌లో కాలిపోయినవి ఇప్పటికే కోర్టులకు సమర్పించిన డాక్యుమెంట్ల కాపీలేనని, ఒరిజినల్స్ కోర్టు వద్ద భద్రంగా ఉంటాయని ఆమె పునరుద్ఘాటించారు. ఈ అగ్నిప్రమాదంపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# జిల్లాలను మార్చే ఆలోచన లేదు

మొదటి పేజీ తరువాయి...

చేశారు. పేదలంటే ప్రేమలేని కెసిఆర్ పది సంవత్సరాల తన ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ గృహాలు ఇవ్వలేదని గుర్తు చేసిన ముఖ్యమంత్రి తమ ప్రభుత్వం 4.5 లక్షల ఇండ్లను ఇచ్చామని తెలిపారు. వచ్చే ఏప్రిల్ లో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు ఉంటుందని అర్హులందరికీ ప్రాధాన్యత కల్పిస్తామని భరోసానిచ్చారు. రెండు కోట్ల మంది తరలివచ్చిన మేడారం జాతరను విజయవంతంగా నిర్వహించామని ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే గోదావరి పుష్కరాలకు గోదావరి తీర ప్రాంతాల ఆలయాలను అభివృద్ధిపరిచేందుకు బాసర నుండి భద్రాచలం వరకు మూడు నాలుగు వేల కోట్లు వెచ్చించి అభివృద్ధి పరుస్తామని ఆయన భూపాలపల్లి వేదికగా హామీ ఇచ్చారు. మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మునిసిపాలిటీలకు తన రెండేళ్ల కాలంలో ఆరువేల 116 కోట్లు వెచ్చించి అభివృద్ధి పరిచినట్లు తెలిపారు. వరంగల్ ఉమ్మడి జిల్లాకు సుమారు 17 వేల కోట్లు కేటాయించి మౌలిక సౌకర్యాలు కల్పించినట్లు ఆయన ఈ సందర్భంగా వివరించారు. గండ్ర ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డి శ్రీధర్ బాబు కొండ సురేఖ, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య, కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట్ల రాజబాబు తదితరులు పాల్గొన్నారు

# ఆర్ఎస్ఎస్ పదవికి ఎన్నికలు ఉండవు

మొదటి పేజీ తరువాయి...

నుంచి సంఘ్ పని చేయించుకుంటుందని సరదాగా వ్యాఖ్యానించారు. వీర్ సావర్కర్‌కు భారతరత్న పురస్కారం ఇస్తే దాని ప్రతిష్ఠ పెరుగుతుందని భాగవత్ అన్నారు. దేశ ప్రయోజనాలకు నష్టం వాటిల్లకుండా భారత్- అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు భావిస్తున్నానని చెప్పారు. అన్ని వర్గాలను పరిగణనలోకి తీసుకొని 'ఉమ్మడి పౌరస్మృతి' రూపొందించాలని, అది విభేదాలకు దారి తీయకూడదని పేర్కొన్నారు. ప్రచారం చేయడం సంఘ్ పని కాదని, సంస్కారాలను పెంపొందించడమే నని తెలిపారు.

# ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం రేవంత్ పనే

మొదటి పేజీ తరువాయి...

శాఖలో ఇలా జరగడం చరిత్రలో తొలిసారి అన్నారు. విచారణ చివరి దశకు చేరుకోవడంతో సాక్ష్యాలు మాయం చేశారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డితో బీజేపీకి లాలూచీ లేకపోతే దీనిపై విచారణ జరిపించాలి అని డిమాండ్ చేశారు. అగ్నిప్రమాదంపై తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని ఫోరెన్సిక్ ల్యాబ్ డైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ అగ్నిప్రమాదంపై పోలీసులకు ఫిర్యాదు చేశాం. ప్రమాదానికి గల కారణాలపై వారు దర్యాప్తు చేపట్టారు. జరిగిన నష్టంపై అధికారులు అంచనాలు రూపొందిస్తున్నారు. దీనిపై స్పష్టత వచ్చాక వివరాలు వెల్లడిస్తాం. ఈ ప్రమాదంపై కొందరు అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. రెండు కీలక కేసుల్లోని ఆధారాలు కాలిపోయినట్లు దుష్ప్రచారం జరుగుతోంది. ఆయా కేసులకు సంబంధించిన సామగ్రిని గతంలోనే కోర్టుకు అప్పగించాం. 2015 నాటి ఏసీబీ కేసు విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన కేసులోనూ ఆధారాలు కోర్టుకు సమర్పించాం. 2024 వరకు సేకరించిన 136 ఆధారాల్లో 7 మినహా మిగతావన్నీ న్యాయస్థానానికి ఇచ్చేశాం. అన్ని ఆధారాలు, పరికరాలను ఎఫ్ఎస్ఎల్ సురక్షితంగా ఉంచుతుంది. ఏదైనా జరిగితే మా టీమ్ సమాచారాన్ని పునరుద్ధరిస్తుంది అని శిఖా గోయల్ చెప్పారు.

# మంచు విష్ణుకు నోటీసులు

మొదటి పేజీ తరువాయి...

ఇచ్చారు. మరోవైపు, మోహన్ బాబుకు కూడా నోటీసులు ఇద్దామని పోలీసులు అనుకుంటుండగా... ఆయన అందుబాటులో లేకపోవడంతో ఇవ్వలేకపోతున్నారు. ఈ కేసులో మోహన్ బాబు ఏ2గా ఉండగా... ఏ3గా మంచు విష్ణు ఉన్నారు. నటుడు మోహన్ బాబు యూనివర్సిటీలో నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని... ప్రభుత్వం సూచించిన ఫీజులనే అమలు చేయాలంటే గత కొన్నేళ్లుగా విద్యార్థి సంఘాల నేతలు పోరాటం చేస్తున్నారు. ఉన్నత విద్యా మండలి ఆదేశాలను ధిక్కరిస్తూ విద్యార్థులను వేధిస్తున్నారని ఎస్ఎఫ్ఐ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల కలెక్టరేట్ వద్ద ధర్నాకు బయలుదేరిన ఎస్ఎఫ్ఐ నేతలను సుమారు 30 మంది బౌన్సర్లు వచ్చి అడ్డగించారని... వారిపై దాడి చేశారంటూ సీపీఎం నేతలు ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఏఎస్పీ నేతృత్వంలోని ప్రత్యేక పోలీస్ బృందాలు వారి వాహనాలు వెంటాడి... విద్యార్థి నాయకులను విడిపించినట్లు సీపీఎం నేతలు వెల్లడించారు. ఆ తర్వాత ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్బర్, విద్యార్థి సంఘ నాయకుడు వినోద్‌లను మోహన్ బాబు బౌన్సర్లు కిడ్నాప్ చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మోహన్ బాబు, విష్ణు, వారి పీఆర్వో సతీష్‌లపై కేసు నమోదైంది. ఘటనకు కారణమైన ఐదుగురు బౌన్సర్లను పోలీసులు అరెస్ట్ చేసి వాహనాలు సీజ్ చేశారు. విచారణలో భాగంగా విష్ణుకు నోటీసులు జారీ చేయగా... మోహన్ బాబుకు కూడా నోటీసులు ఇచ్చేందుకు పోలీసులు చూస్తున్నట్లు తెలుస్తోంది.

# మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి నాయకులు





రాజేంద్రనగర్ టిఆర్ఎస్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న శీలం తిరుపతిరెడ్డి .. పార్టీ కండువా కప్పి తిరుపతిరెడ్డి బిఆర్ఎస్ లోకి స్వాగతిస్తున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా రెడ్డి .. పార్టీలో చేరిన నాయకులతో మాజీమంత్రి సబితా రెడ్డి

### భారీ అనుచరగణంతో శీలం తిరుపతిరెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరిక..

### స్థానిక ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతోనే.. రాజేంద్రనగర్ అభివృద్ధి కుంటుపడింది:మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి08(ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గగన్ పహాడ్ కు చెందిన సీనియర్ బిజెపి నాయకులు శీలం తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బి.ఆర్.ఎస్ లో చేరారు.ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ గగన్ పహాడ్ బస్తీకి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి తన 100మంది అనుచరగణంతో మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి పి.కార్తీక్ రెడ్డి,ల సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు.పార్టీలో చేరిన శీలం తిరుపతిరెడ్డి అనుచరవర్గానికి సబితాఇంద్రారెడ్డి,నియోజకవర్గ ఇన్ చార్జి పి.కార్తీక్ రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.శీలం తిరుపతిరెడ్డి చేరికతో బిజెపి పార్టీకి రాజేంద్రనగర్ సర్కిల్ లో పెద్ద దెబ్బ తగిలినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.ఈ సందర్భంగా పి.సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ...పార్టీలో చేరిన వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ప్రతి ఒక్క కార్యకర్తను




పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులకు కండువాక్కపోతున్న సబితా రెడ్డి

కంటికి రెప్పగా కాపాడుకుంటామని,ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.రాబోవు రోజులో బిఆర్ఎస్ పార్టీ విజయమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే అది బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు.బీజేపీ పార్టీకి మతం,దేవుడు, కులం పేరుతో రాజకీయాలు చేయడం తప్ప..ప్రజల అవసరాలు గుర్తుకు రావన్నారు.కాంగ్రెస్ మార్పు తీసుకొస్తామని ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను నెరవేర్చడం లేదన్నారు.కేసీఆర్ అభివృద్ధి పితామహుడని,తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో అగ్రగామిగా నిలిపిన దార్శనిక పాలకుడని పేర్కొన్నారు.కెసిఆర్ పదేళ్లలో జనారంజక పాలన అందించారని గుర్తు చేశారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండేళ్లు గడిచిన ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందన్నారు.హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలం చెందిందన్నారు.ఏ మొహం పెట్టుకొని మున్సిపల్ ఎన్నికలలో ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ఎంతో మంది ముందుకు వస్తున్నారని తెలిపారు.పార్టీకి కష్ట కాలంలో పనిచేసే కార్యకర్తలను ఎప్పుడు గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు.బీఆర్ఎస్ పార్టీల చేరిన వారిలో ఔరాది రమేష్ ముదిరాజ్,పట్లోళ్ల శ్రీధర్ రెడ్డి, మాడపాటి కిషోర్ కుమార్,సూరెడ్డి వెంకటరెడ్డి, ఎనుముల ధనంజయరెడ్డి,చిట్టే మురళి మోహన్,సూరెడ్డి సాయికృష్ణారెడ్డి,సూరారం దేవేందర్ రెడ్డి,ఏ.అమ్రేష్,కొత్తకాపు అశోక్ రెడ్డి,సిద్దయ్య,శెనగపల్లి శ్రీకాంత్ రెడ్డి,బదక్ నరసింహులు,ఎర్ర రవి,వెంకటేష్,సిహెచ్.వెంకటేష్,సతీష్ గౌడ్,మల్లపురం వెంకటేష్,దశరథ్,జోగి జగన్,ఈర్లపల్లి ప్రవీణ్, మల్లారెడ్డి,రాజ్ రెడ్డి,తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సర్పంచుల మాజీ అధ్యక్షుడు సూరెడ్డి కృష్ణారెడ్డ,రాజేంద్రనగర్ మైలార్ దేవ్ పల్లి,హైదర్ గూడ,సులేమాన్ నగర్ డివిజన్ల అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి,ఎస్.వెంకటేష్,చెట్టిగారి నరేందర్ రావు,మహమ్మద్ జహీరుద్దీన్,కోలన్ సుభాష్ రెడ్డి,డి.రమేష్ ముదిరాజ్,నోముల రాముయాదవ్,గుమ్మడి కుమార్,ఈర్లపల్లి ప్రవీణ్, కొంపల్లి జగదీష్,తదితరులు పాల్గొన్నారు



గడ్డం నరేష్ చిత్ర పటం వద్ద నివాళులు అర్పిస్తున్న స్నేహితులు, బంధువులు



భజనలు చేస్తున్న గాయకులు

## దివంగత గడ్డం నరేష్‌కు ఘనంగా నివాళులు

**ఉప్పుగూడ, ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం)**

ఉప్పుగూడ వాస్తవ్యులు గడ్డం లలిత, గడ్డం అశోక్ ల కుమారుడు గడ్డం నరేష్ (పోలీస్ కానిస్టేబుల్) ప్రథమ వర్ధంతి ఆదివారం ఉప్పు గూడ దన్ రాజ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ప్రథమ వర్ధంతి కార్యక్రమం లో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు. దివంగత నరేష్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. దివంగత నరేష్ బార్య విష్ణు ప్రియ, కుమార్తె రిషిక, కుమారుడు కౌశిక్ కుమార్ లను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ భజన మండళ్ల సభ్యులు నరేష్ ను జ్ఞాపకం చేసుకుంటూ పాటలు పాడారు. గాయకులు దన్ రాజ్, చందర్ లతో పాటు సర్వదాస్ భక్త మండలి సభ్యులు పాడిన పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విష్ణు ప్రియ అమ్మ సత్యమ్మ, బంధువులు గడ్డం అంజయ్య, లక్ష్మయ్య, బూర్గుల లక్ష్మి, బూర్గుల బాబు రావు (యాదగిరి), లక్ష్మి , బూర్గుల ( నాగారం) జగన్, పుణ్యవతి, ఎన్ చంద్రకళ, ఎ భీమయ్య, ఎ మాధవి, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.



చార్మినార్ వద్ద సందర్శకుల ఫోటోలు



చార్మినార్ వద్ద సందర్శకులు

## సందర్శకులతో కిక్కిరిసిన చార్మినార్ పరిసరాలు

**బుద్వేల్, ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం)**

ఆదివారం చార్మినార్ పరిసరాలు జన సందోహంతో నిండిపోయాయి. చార్మినార్, మక్కా మజీదు లను తిలకించడానికి, షాపింగ్ చేయడానికి వేలాది మంది సం దర్శకులు తరలిరావడంతో చార్మినార్ పరిసర ప్రాంతాలలో నడవడానికి కూడా వీలు లేకుండ పోయింది. సందర్శకులు చార్మినార్ ను సందర్శించడమే కాకుండ చార్మినార్ పైకి ఎక్కి సంతోషంగా గడిపారు.

**నిమ్రా చాయ్ కు బలే గిరాకి :**

చార్మినార్ పక్కన ఉన్న నిమ్రా హోటల్ లో ఇరానీ చాయ్ తాగడానికి ప్రజలు ఎగబడ్డారు. టోకెన్ తీసుకోవడానికి అర గంట వేచి చూసి మరీ టీ త్రాగారు. ఇరానీ చాయ్, ఉస్మానియా బిస్కట్లు తింటు సందర్శకులు చార్మినార్ అందాలను తిలకించారు.

**మక్కా మసీదులో ప్రార్థనలు**

చార్మినార్ సందర్శనకు వచ్చిన ముస్లీం సోదరులు ఆనంతరం మక్కా మసీదు ను సందర్శించి అక్కడ ప్రార్థనలు చేశారు. పలువురు హిందువులు కూడా మక్కా మసీదు ను సందర్శించి తమ మనసులో ప్రార్థనలు చేసుకున్నారు.

ఇళ్ల మధ్య కంచలేని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్



## నేడు కిస్మత్ పూర్ విద్యుత్ సరఫరాలో అంతరాయం

**బండ్లగూడ, ఫిబ్రవరి 8(ప్రభాత ఉదయం)**

కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిర్వహణ నిమిత్తం సోమవారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ మల్లేష్ రాజ్ తెలిపారు. కిస్మత్ పూర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 01:30 గంటల వరకు 11 కేవీ డిఫెన్స్ కాలనీ ఫీడర్ పరిధిలో ఆర్వి నిర్మాణ్, ట్రంఫ్ విల్లా, సాయిబాబా కాలనీ, డిఫెన్స్ కాలనీ, రామ్ కీ విల్లా, ఖాదర్ ఎన్ఆర్ఐ, అలాగే మధ్యాహ్నం 02:30 గంటల నుండి సాయంత్రం 05:30 గంటల వరకు 33/11 కేవీ కిస్మత్‌పూర్ సబ్-స్టేషన్ నుండి వెలువడే 11 కేవీ ఎల్.వి. ప్రసాద్ ఫీడర్ పరిధిలోని కేటీటీ కాలనీ, శ్రీ బాలాజీ ఎన్‌క్లేవ్, రాజా క్షేత్ర, గిరిధారి, గిరిధారి విస్టా, దర్గా కాలిస్థాన్, ఎల్.వి. ప్రసాద్, కీర్తి విల్లాస్, నమహా, మాఫర్ కన్‌స్ట్రక్షన్ 80 యార్డ్స్ & 60 యార్డ్స్ మొదలైన ప్రాంతాలలో నిర్వహణ ,చెట్ల కొమ్మల నరికివేత పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ మల్లేష్ రాజు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ సరఫరా అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



సార్వత్రిక సమ్మె గోడ పత్రిక ను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు, కన్యగారి నర్సింహారెడ్డి తదితరులు

## ఈ నెల 12న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**బుద్వేల్, ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం) :**

*ఈ నెల 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి కోరారు. దేశ వ్యాప్త సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్ ను బుద్వేల్ లోని సీపీఐ కార్యాలయం(ఏఆర్ దేవరాజ్ భవన్) ఆవరణలో ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లుగా చేసిందన్నారు. వాటితో కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. అందుకే నాలుగు లేబర్ కోడ్ లుగా రద్దు చేసి కార్మికులకు పాత పద్ధతిలోనే గతంలో ఉన్న కార్మిక చట్టాలను అమలు చేయాలని ఈ నెల 12న దేశ వ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఆ సమ్మెను ప్రతి కార్మికుడు విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమం లో నాయకులు ఎం రెరియాజ్. జే ఆనంద్ గౌడ్, జే విజయానంద్ గౌడ్, జి.సత్యం, సదానంద్ గౌడ్, సలీం, సాబీర్, రాంచందర్, మునేశ్వరీ, ఉర్మిళ, జ్యోతి, బుజ్జి, గంగారాం, హుస్సేన్, ఆంజనేయులు, కొండయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.*



మాట్లాడుతున్న కన్యగారి నరసింహా రెడ్డి



అభ్యర్థికి మంగళహారతులు పడుతున్న ఓటర్

## 14వ వార్డులో బిఆర్ఎస్ గెలుపు కాయం

### అభ్యర్థి కదిరే రాజశేఖర్ రెడ్డి..జోరుగా కారు ప్రచారం..

### ఒగ్గు కళాకారులతో, మహిళల కోలాట అటలతో ప్రచారం..

### ఇల్లు, ఇల్లు తిరుగుకుంటూ ముమ్మరంగా ప్రచారం..

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 08(ప్రభాత ఉదయం)**

జనగామ మున్సిపాలిటీ ఎన్నికలలో 14 వ వార్డు లో బిఆర్ఎస్ విజయం కాయం మని అభ్యర్థి కదిరే రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం వార్డు లోని ఇల్లు, ఇల్లు తిరుగుకుంటూ ప్రతి ఓటర్ ను కలుస్తూ పెద్ద ఎత్తున ఒగ్గు కళాకారులతో, మహిళల కోలాటం ఆటలతో ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి కదిరే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నాకు రాజకీయాలు కొత్త, నన్ను జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి 14వ వార్డు అభివృద్ధి కోసం పంపారు. ఈ వార్డు ను అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. ఈ వార్డు లోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లలకు నా విద్యాసంస్థలో 25 శాతం ఫీజు రాయితీ కల్పిస్తానన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనాన్ని నిర్మిస్తానన్నారు. అంబేద్కర్ నగర్ ను జనగామ మున్సిపాలిటీ లోనే నెంబర్ వన్ వార్డుగా తీర్చిదిద్దుతానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపాల్ చైర్మన్ గాడిపల్లి ప్రేమలత రెడ్డి, అంబెద్కర్ నగర్ మాజీ కౌన్సిలర్ వి. రాజేందర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేశ్వర్ చారీ, బిఆర్ఎస్ పార్టీ వార్డు ఇంచార్జి మద్దికుంట రాధా,ముసిని రాజు, కోనేటి స్వామి, యూత్ సభ్యులు పాండు, జగదీష్, శ్రీను, బేబీ, రాజు, వార్డు నహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



ఉచిత నేత్ర శిబిరంలో పాల్గొన్న ప్రజలు

## నవజ్యోతి యూత్ క్లబ్‌లో ఉచిత నేత్ర వైద్య శిభిరం

**బుద్వేల్, ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం),**

రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ప్యూర్ ఇండియా ట్రస్టు, ఏటీజీ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శనివారం జనరల్ చెక్ అప్ చేసిన డాక్టర్లు ఆదివారం బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం నేత్ర పరీక్షలు చేసిన డాక్టర్లు అవసరమైన వారికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నవజ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షులు ఎం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎస్ గంగాధర్, ఉపాధ్యక్షులు పి.రమీందర్, క్రీడల కార్యదర్శి ఎం ప్రవీణ్ కుమార్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# కమలం గుర్తుకు ఓటు వేయండి..
# బిజెపితోనే అభివృద్ధికి బాటలు వేయండి

**బిజెపి రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్**

**బిజెపికి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు: జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్**



హిమాయత్ నగర్ లో ప్రచారంలో పాల్గొన్న ఎంపీ డాక్టర్ కే లక్ష్మణ్,బిజెపి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజగోపాల్ గౌడ్



ప్రచారంలో మహిళ నాయకురాళ్ల తో జిల్లా బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి మేకల వనిత రెడ్డి



ప్రచారంలో ప్రజలకు కమలం పువ్వు గుర్తు చూపిస్తున్న రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం,

**మొయినాబాద్, ఫిబ్రవరి 8(ప్రభాత ఉదయం)**

మున్సిపాలిటీ పరిధిలోని 1,2,3,10,19,20,21,22,23 వార్డ్ ల లో ఆదివారం రాజ్యసభ సభ్యులు, బిజెపి ఓ బి సి సెల్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె లక్షణ్ జిల్లాఅధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ తో కలిసి రోడ్ షో నిర్వహిస్తూ బిజెపిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్ మాట్లాడుతూ... బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అందుకోసం ప్రజలు కమలం గుర్తుకు ఓటు వేసి మొయినాబాద్ మున్సిపాలిటీ లోని ప్రతివాడు కౌన్సిలర్ బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బిజెపి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో ఎక్కడికి వెళ్లినా బిజెపికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని భారీ మెజార్టీతో అభ్యర్థులు గెలవడం ఖాయం అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ ఎన్ మల్లారెడ్డి, రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నోమొని మల్లేష్ యాదవ్, బిజెపి రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి మేకల వనిత రెడ్డి, రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు పసుపుల సందీప్ ముదిరాజ్,బీజేపీ రంగారెడ్డి జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ చేడంవెంకటరమణ గుప్తా,,విఠల్ స్,సోల్కర్ రెడ్డి ,హరి కిషన్ జి,మల్లేష్ చారి , బాలకృష్ణ బండారి,అంబిక,రాకేష్ గౌడ్,శివ,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీమల్లికార్జున,బీరప్పస్వాముల పూజల్లో పాల్గొన్న మాజీ హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజల సుభిక్షంగా ఉండాలి**

**మణికొండ,ఫిబ్రవరి08(ప్రభాత ఉదయం)**

*శ్రీమల్లికార్జున,బీరప్పస్వాముల ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్గౌడ్,మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,లు అన్నారు.మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడలో శ్రీ మల్లికార్జునస్వామి,బీరప్పస్వామీ కళ్యాణ మహోత్సవానికి మాజీ పార్లమెంట్ సభ్యులు,మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,తో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మహోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్వామి కరుణ,కటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు వివరించారు.తన నియోజకవర్గంలోని ప్రజలు ఎల్లపుడు సుఖ,సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.*



లక్ష్మిగూడ వాంబే కాలనీలో జరిగిన పద్మశాలీ ల సమావేశంలో మాట్లాడుతున్న ఆ సంఘం నాయకులు ఎర్వ సత్యనారాయణ

# రాబోయే గ్రేటర్ ఎన్నికలలో ప్రధాన పార్టీలు పద్మశాలీలకు టికెట్లు ఇవ్వాలి

**బుద్వేల్, ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం):**

రాబోయే గ్రేటర్ ఎన్నికలలో మైలార్దేవుపల్లి, కాటేదాన్ డివిజన్ల నుంచి పద్మశాలి సంఘం నాయకులు పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారని, రాజకీయ పార్టీలు అవకాశం కల్పించాలని పద్మశాలి సంఘం రంగారెడ్డి జిల్లా నాయకులు ఎర్వ సత్యనారాయణ అన్నారు. లక్ష్మీగూడ వాంబే కాలనీలో ఆదివారం జరిగిన పద్మశాలి సంఘం సర్వ సభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మైలార్దేవుపల్లి, కాటేదాన్ డివిజన్లలో మెజారిటీ ఓటర్లుగా పద్మశాలీలు ఉన్నారన్నారు. ఇంతకాలం వివిధ పార్టీల నాయకులను గెలిపిస్తు వస్తున్నామన్నారు. ఇక మీదట అలా జరుగదని, మెజారిటీ ఓటర్లున్న పద్మశాలీలకు అన్ని పార్టీల నాయకులు సీట్లు ఇవ్వాలన్నారు. పద్మశాలీలు కూడా ఐఖ్యతగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ ఎదుగుదల తోనే అన్ని రం గాలలో అభివృద్ధి సాదించగలుగుతామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ లు పద్మశాలీలకు టికెట్ ఇచ్చి తీరాల్సిందేనని, లేని పక్షంలో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయడానికి కూడా వెనుకాడమన్నారు. అం దుకే ప్రతి వారం ఒక బస్తీలో పద్మశాలీల సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఓటు అనే ఆయుధంతో తమ హక్కుల సాధన కు ముందుకు నడుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు మునుగపాటి వెంకటేశ్, సంకూరి జయప్రకాశ్, మసున వెంకటేశ్, కాశిగారి యాదగిరి, పులిజాల వివేకానంద, కొంపల్లి జగదీశ్, ఉస్కెమూరి విజయ్ కుమార్, పి. సూర్యనారాయణ, పి.సూర్యకిరణ్, సిరిసాల నారాయణ, బిర్రు రాధాక్రిష్ణ, బొల్ల వెంకటేశ్, కోట శ్యామ్ కుమార్, యంజాల మహేశ్ రాజ్, గంజి లాలీశ్వర్, దొంతరాజు, గంజి రాజు, శీరందాసు నరేందర్, సంకూరి శ్రీకాంత్, నారాయణ, శీరందాను ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ సమస్యలపై పోరాడుతున్న సిపిఎం అభ్యర్థిని గెలిపించండి

**3 వార్డులో కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న...! సిపిఎం అభ్యర్థి బూడిది జ్యోతి గోపి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి...!!**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండీ అబ్బాస్**


**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రముఖ వైద్యులు దళిత రత్న డాక్టర్ సిహెచ్ రాజమౌళి...**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 08 (ప్రభాత ఉదయం):**

జనగామ మున్సిపల్ ఎన్నికలలో 3 వ వార్డు కు కాంగ్రెస్, సిపిఐ, పార్టీ లు బలపర్చిన సిపిఎం అభ్యర్థి బూడిద జ్యోతి గోపి గెలుపు కోసం ఆదివారం వార్డు మొత్తం గల్లీ గల్లీ డప్పు చప్పుళ్లతో, మహిళల కోలాటం ఆటలతో జోరుగా ప్రచారం చేశారు. ఈ ప్రచారం లో 3వ వార్డు ఓటర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రముఖ వైద్యులు దళిత రత్న డాక్టర్ సిహెచ్ రాజమౌళి పాల్గొని మాట్లాడుతూ.. 3వ వార్డు గత 20 సంవత్సరాలుగా నిరాధారణకు గురైందని, పెద్దపెద్ద భవంతులు ఉండి. హైదరాబాదు రోడ్డును, బస్టాండ్ చౌరస్తాను, కలెక్టర్ బంగ్లాను ఆనుకొని... అన్ని అవకాశాలు ఉండి వార్డు అభివృద్ధి పట్ల సరియైన అవగాహన లేని వారు గతంలో కౌన్సిలర్లు గెలిచి పట్టించుకోలేదని. కౌన్సిలర్ పదవిని వారి సొంత ప్రయోజనాలకు వారి కుటుంబ అవసరాలకు వాడుకున్నారని. ఫలితంగా తీవ్రమైన సమస్యలతో మన వార్డు ప్రజలు సతమతమవుతున్నారని.అందులో నేను కూడా ఉన్నానన్నారు. గత 30 సంవత్సరాలుగా పట్టణ సమస్యలపై పోరాడుతున్న, అలాగే వాడ సమస్యలన్నీ సంపూర్ణ అవగాహన కలిగి ఉన్న బూడిది జ్యోతి కి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.. ఒక వైద్యుడిగా ఇప్పటివరకు నేను వార్డు ప్రజల వద్దకు వచ్చి చెపుతున్నాను. ఈసారి కాంగ్రెస్ కమ్యూనిస్టు కలిసి అభివృద్ధి చేయడం కోసం మన ముందుకు వచ్చారు కాబట్టి ఈ సందర్భంలో అభివృద్ధి అనే ఎజెండాతో మన ముందుకు వచ్చిన సిపిఎం అభ్యర్థిని గెలిపించినప్పుడు మాత్రమే మన వార్డు సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండీ అబ్బాస్, కల్లుగీతా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్వి రమణ, సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సింగారపు రమేష్, కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్చార్జి కే మహేందర్ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు లోక్ కుంట్ల ప్రవీణ్, వార్డ్ ప్రెసిడెంట్ మచ్చ ప్రవీణ్, కోట నాయక్, గజ్జెల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# గజ ఈత పోటీలలో ప్రతిభ చాటిన ఆర్టీసీ ఉద్యోగి కొంగల్ల శ్రీనివాస్

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం)**





ఈత పోటీలలో ప్రతిభ కనబరిచిన కొంగళ్ళ శ్రీనివాస్

ఆక్వా డెవిల్స్ విజయవాడ ఆధ్వర్యంలో ఆదివారం క్రిష్ణా నదిలో జరిగిన రివర్ క్రాసింగ్ ఈత పోటీలలో ఆర్టీసీ ఉద్యోగి, అత్తాపూర్ కు చెందిన కొంగల్ల శ్రీనివాస్ మరో సారి తన ప్రతిభ ను కనబరిచారు. దాదాపు రెండు కిలోమీటర్ల పొడవునా విజయవాడ వద్ద క్రిష్ణా నదిలో ఈత కొట్టి కేవలం 38 నిమిషాల వ్యవధిలో తీరానికి చేరి 6వ స్థానంలో నిలిచారు. వరుసగా నాలుగో సంవత్సరం కూడా ఆయన ప్రతిభ ను కనబరచడం పట్ల విజయవాడ ఆక్వా డెవిల్స్ ప్రతినిధులు శ్రీనివాస్ ను అభినందించారు. తాను ఈత పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరచడానికి ఈర్టీసీ ఉన్నతాధికారులు ప్రోత్సాహం కారణమని కొంగల్ల శ్రీనివాస్ ప్రకటించారు.

# కాంగ్రెస్ కంచుకోటపై బీఆర్ఎస్ జెండా ఎగరనుంది

**16వ వార్డులో విజయం దిశగా సాగుతున్న ఎక్కలదేవి ఆకాంక్ష..**

**వార్డు అభివృద్ధికి సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాకారాన్ని ప్రకటించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 08(ప్రభాత ఉదయం)**





జనగామ మున్సిపాలిటీ ఎన్నికల లో అతిపిన్న వయసుగల కౌన్సిలర్ అభ్యర్థి గా నిలిచిన 16వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి ఎక్కలదేవి ఆకాంక్ష గెలుపు కోసం ఆదివారం మధ్యాహ్నం జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి తో కలిసి వార్డులో విస్తృత ప్రచారం చేసారు. ప్రజలందరినీ కలిసి కారు గుర్తుకు ఓటేసి ఆకాంక్షని గెలిపించాలని కోరారు. పర్యటనలో భాగంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి వార్డు అభివృద్ధి, సంక్షేమానికి పలు వాగ్దానాలు చేసారు. మహిళల సంక్షేమం, ఉపాధి కల్పనే ప్రధన లక్ష్యంగా చిన్న తరహా కుటీర పరిశ్రమ ఏర్పాటు, ఉచిత ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు, సొసైటీ కమ్యూనిటీ భవనం, ప్రతీ నెల ఉచిత హెల్త్ క్యాంప్, దేవాలయాల అభివృద్ధి, సీసీ కెమరాల ఏర్పాటు ఇలా అనేక వాగ్దానాలను చేసారు. అంతేకాకుండా తన స్వీయ ఖర్చులతో వాటర్ ప్లాంట్ ప్రకటించారు. దళిత, గిరిజన, బహుజన, మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం బీఆర్ఎస్ కృషి చేస్తుందన్నారు. ఆకాంక్ష బృందం ప్రతీ ఇల్లు తిరిగి వారి కష్టాలు, అవసరాలు తెలుసుకుంటూ వార్డు ప్రజా మేనిఫెస్టో రూపొందించారు. ఈ మేనిఫెస్టో ఎమ్మెల్యేకి అందించారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది మహిళలు, యువకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్-కార్మికుల మెడకు ఉరితాళ్ళు..

**కార్మికోద్యమానికి ముక్కుతాడు వేయడానికి లేబర్ కోడ్స్:రంగారెడ్డి జిల్లా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు విమర్శ**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి08(ప్రభాత ఉదయం)**



లేబర్ కోడ్స్-కార్మికుల మెడకు ఉరితాళ్ళు అని,కార్మికోద్యమానికి ముక్కుతాడు వేయడానికి లేబర్ కోడ్స్ అని రంగారెడ్డి జిల్లా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు విమర్శించారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం హసన్ నగర్ పరిధిలోని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కార్మికుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ...ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు.భారతదేశంలోని నేడు ఉత్పత్తి చేసుకోండి లాభాలు చేసుకోండని,మన దేశ పెట్టుబడుదారులు కోరగా,నాడు పీవీ నుండి మోడీ వరకు ఎగుమతులు చేసుకోండి లాభాలు కోసుకోండి అని కోరుతున్నారన్నారు.కీలకమైన సేవారంగం ఎగుమతులు సైతం 2024 22 కంటే 2022 డిసెంబర్ నాటికి దిగజారాయని,దాని ఫలితమే ఐటీ సెక్టార్ రిట్రైన్మెంట్లు అని,ఈ సంక్షోభ దశలో తమ లాభాలు తగ్గిపోకుండా ఉండాలంటే కార్మికులపై దాడు ఒకటే పెట్టుబడిదారుల ముందున్న ఏకైకకే మార్గమన్నారు.అందుకే నరేంద్ర మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ తీసుకురావడం జరిగిందన్నారు. దేశంలోని మోడీ సర్కార్ పెంచిన వర్గ దాడిలో కోడ్స్ కీలకమైనవి,ఉపాధి హామీ చట్టాన్ని ధ్వంసం చేసిందని,మూడు రైతుల నల్ల చట్టాన్ని దొడ్డిదారిలో మళ్లీ తెచ్చే పనిలో ఉందని,విత్తన చట్టం దానిలో ఒకటని,కష్టజీవులందరిపై కసిగా దాడి సాగుతుందన్నారు. మన దేశంలో కార్మిక వర్గం సంఘటితమవడం మొదలుపెట్టి దాదాపు 150ఏళ్లు ఏ చట్టాలు లేకముందే కార్మికులు సంఘటితమయ్యారన్నారు. పోరాడి కొన్ని చట్టాలు సాధించుకున్నారన్నారు. స్వాతంత్ర్యనంతరమే ఫ్యాక్టరీ చట్టం (1948)ద్వారా ఎనిమిది గంటల పని అమలులోకి వచ్చిందన్నారు.మన దేశ కార్మిక వర్గం చేసిన నిరంతర పోరాటాల ఫలాలు మన దేశ కార్మిక చట్టాలు,స్వతంత్ర భారతావనిలో వచ్చిన కార్మిక చట్టాలన్నీ ఆ పోరాట ఫలితాలే ప్రభుత్వాల బిక్ష కాదని మండిపడ్డారు. మోడీ గుజరాత్ నుండి ఢిల్లీకి దిగుమతి చేసుకొని ప్రధాని పీఠంపై ప్రతిష్టతుడైనాడని,ఆయన కొద్దిమందికి అమృతభాండం చిలుకరిస్తూనే,కోట్లాదిమంది కష్టజీవులకు డ్రీప్ ఇరిగేషన్ (తుంపర సేద్యం) ద్వారా విషాన్ని విరజిముతున్నాడని విమర్శించారు.ఈ విషయాన్ని మింగి చావడం కంటే తిరగబడడమే మన ముందున్న కర్తవ్యం అని కార్మికులకు పిలుపునిచ్చారు.రంగారెడ్డి జిల్లా ఏఐటియుసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ..లేబర్ కోడ్ల ప్రధాన ఉద్దేశం దేశంలో కార్మిక ఉద్యమాన్ని దెబ్బతీయడం ద్వారా పెట్టుబడితికి దాని దోపిడీకి అటంకాలు లేకుండా చేయడం సులభతర వ్యాపారం పేరిట కార్మిక జన సమూహాన్ని కట్టు బానిసలుగా మార్చుకోవాలని మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అని అన్నారు.రాష్ట్రంలోనే మున్సిపల్ కార్మికులను పర్మనెంట్ చేయాలన్నారు.పర్మినెంట్ చేసేవరకు కనీస వేతనం కాంగ్రెస్ ప్రభుత్వం 26వేల రూపాయలు అమలు చేయాలని అన్నారు.అన్ని రంగాల్లో పనిచేసే కార్మికుల సమస్యల మీద ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను అరంఘర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల ఏఐటీయూసీ నాయకులు మహ్మద్ షఫీ,వెంకటేష్,శేఖర్,వై విజయ్ కుమార్,సిహెచ్ రవి,ఎన్ కృష్ణ,సిహెచ్ నరసింహ,టి బుచ్చయ్య,జే పద్మమ్మ,సత్యమ్మ,శకుంతల, సుశీల,అనిత, రాములమ్మ, రేణుక,యాదమ్మ,భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న ఆలోచనల సమాహారమే ఎడ్యు ఎక్స్పో






### జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి

**పటాన్ చెరు, ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం):**

ఎడ్యు ఎక్స్పోల నిర్వహణ ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం, వినూత్న ఆలోచనలను వెలికితీయడానికి మంచి వేదికగా నిలుస్తాయని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం బొల్లారం డివిజన్ పరిధిలోని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఎడ్యు ఎక్స్పో 2026 కార్యక్రమాన్ని పాఠశాల నిర్వాహకులు ప్రసాద్ రెడ్డి, డైరెక్టర్ ఒగ్గు సతీష్ కుమార్ లు జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సామాన్య శాస్త్రం,గణితం, సాంఘిక శాస్త్రం కు సంబంధించి తయారుచేసిన కళాకృతులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తయారుచేసిన వివిధ రకాల నమూనాలు ఆయన పరీక్షించగా పరిశీలించి, ఆయా నమూనాలు, కళాకృతులు గురించి విద్యార్థుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత నైపుణ్యాలను మెరుగుపరచడానికి వారి ఆలోచనలు కళాకృతులుగా రూపాంతరం చెందడానికి ఇలాంటి కార్యక్రమాలు వేదికగా నిలుస్తాయని అన్నారు. ఎడ్యుఎక్స్పో విద్యార్థుల్లో సృజనాత్మకత శాస్త్రీయ దృక్పథం వినూత్న ఆలోచనలు ప్రదర్శించేందుకు వేదికగా నిలుస్తాయన్నారు. ఆయా పాఠ్యాంశాల విభాగాల్లో మెళకువలు నైపుణ్యాలను తెలుసుకునే అవకాశంతో పాటు నలుగురితో పంచుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇక నేటి ఆధునిక యుగంలో రోబోటిక్స్ ఆవశ్యకత ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు పోటీలు నిర్వహించారు . రోబోటిక్స్ విద్యపై విద్యార్థులు ఆసక్తి కనబరిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు రూపొందించిన శాస్త్రీయ నమూనాలను స్టాళ్లను ఏర్పాటు చేసి ఎక్స్పోలో ప్రదర్శించడం మంచి పరిణామన్నారు. ఎక్స్పోలో ఉత్తమ ప్రాజెక్టులు రూపొందించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపక డైరెక్టర్లు, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





ప్రచారం చేస్తున్న బాలమణి శ్రీనివాస్

## ప్రజా ప్రభుత్వ అండతో జనగామ ప్రజలకు సేవ చేయడమే మా లక్ష్యం...!

**పట్టణ ప్రజలు ఆదరించి గెలిపించండి... అభివృద్ధి చేస్తా...!!**

**కడకంచి బాలమణి శ్రీనివాస్...!!!**

**జోరుగా 22 వ వార్డు లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం...!!!!**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 08(ప్రభాత ఉదయం):**

జనగామ మున్సిపాలిటీ ఎన్నికల లో 22 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కడకంచి బాలమణి శ్రీనివాస్, ఆదివారం ప్రచారంలో భాగంగా ఇల్లు, ఇల్లు తిరుగుకుంటూ... తన గెలుపు కోసం ఓటర్లను కలుసుకుంటూ... వార్డ్ లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి కడకంచి బాలమణి శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వ అండతో జనగామ మున్సిపాలిటీ ప్రజలకు సేవ చేయడమే మా లక్ష్యంగా ఈ ఎన్నికల బరిలో ఉన్నమన్నారు. ప్రజలు దీవించి, ఆదరించి నన్ను గెలిపిస్తే వార్డులో ఉన్న సమస్యలను... నా స్వంత నిధులతో సస్యశ్యామలం చేస్తానన్నారు. రాజకీయాల్లోకి రావడం ఇదే మొదటిసారి నాకు డబ్బులు లేక కాదు, ఈ ప్రాంత బిడ్డగా ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో వచ్చాను... కాబట్టి మమ్ములను ఆదరించి జనగామ మున్సిపల్ కి పంపించినట్లయితే మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలే మా సమస్యలుగా భావించి, వాటిని మా భుజస్కందాలపై వేసుకొని పనిచేస్తామని, ఈ సందర్భంగా ఓటర్లకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు...ఉచిత బ బస్సు సౌకర్యము, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇల్లు మొదలగు పథకాలు ఇస్తున్న.. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆకర్షితులై మాపై నమ్మకం ఉంచి ఆదరించి అభిమానించి గెలిపిస్తే...24 గంటలు నా వార్డు ప్రజల కోసం సేవ చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డు ఇంచార్జ్ గంగారబోయిన మహేందర్, ఓబీసీ సెల్ జనగామ జిల్లా అధ్యక్షుడు ఈర్ల లక్ష్మణ్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు నిమ్మ కరుణాకర్ రెడ్డి, మినలాపురం జలందర్, బంధారం క్రాంతి, పాండవుల కమలాకర్, గవ్వల సతీష్, బాల్దే సాయికిరణ్, సంపత్, జోగు స్వామి, మధు, బాల్దే గణేష్, అభిషేక్, మల్లికార్జున్, కర్ణాకర్, రాజు, విజయ్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 9న నోటిఫికేషన్

**అమరావతి ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం)**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు కసరత్తు చేస్తోంది. మార్చి 9వ తేదీన మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన అధికారిక నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఇప్పటికే రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పదవీకాలం ముగియ వస్తుండటంతో, సకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ సిద్ధమవుతోంది. కొత్త ఓటర్ల జాబితా తయారు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని నోటిఫికేషన్లు జారీ చేశారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పదవీకాలం వచ్చే నెల 17తో ముగియనుంది. మరోవైపు గ్రామ పంచాయతీలో పదవీకాలం ఏప్రిల్ 2న ముగియనుంది. మున్సిపల్ పోరుకు సంబంధించి ఎన్నికల సంఘం ఇప్పటికే జిల్లాల వారీగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది.




## మాటిస్తున్నాం

**ఇంద్రేశం మున్సిపాలిటీ అభివృద్ధి మా బాధ్యత**

**అధికార పార్టీకి ఓటేస్తేనే సమగ్రాభివృద్ధి : నీలం మధు, కాటా శ్రీనివాస్ గౌడ్**

**పటాన్ చెరు, ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం):**

ప్రభుత్వం నడుపుతున్న పార్టీని స్థానిక ఎన్నికల్లో గెలిస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందని కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే మీ అభివృద్ధి బాధ్యత మాదంటూ మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఆదివారం ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలో ఇరువురు నేతలు ఆయా వార్డు కాంగ్రెస్ అభ్యర్థులతో కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేస్తూ ప్రతి ఇంటికి సంక్షేమం ప్రతి వాడకు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తుందన్నారు. నూతనంగా ఏర్పడిన ఇంద్రేశం మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న 15 కోట్ల ప్రత్యేక నిధులతో ఈ ప్రాంతానికి అవసరమైన మౌళిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పటాన్ చెరు నుంచి ఇంద్రేశం వచ్చే ప్రధాన రహదారిని విస్తరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఇప్పటికే జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి తో మాట్లాడి నిధుల మంజూరు విషయంలో హామీ తీసుకున్నామని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి సాధ్యపడుతుందని ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించి చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఇంద్రేశం పీసీసీ ఇంచార్జ్ పారిజాత నరసింహ రెడ్డి, స్థానిక నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ స్థాయి అబాకస్ పోటీలకు అర్హత సాధించిన బొల్లారం వశిష్ట పాఠశాల విద్యార్థిని దీక్షిత

**పటాన్ చెరు, ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం):**

జాతీయ స్థాయి అబాకస్ పోటీలకు బొల్లారం వశిష్ఠ స్కూల్కు చెందిన 3వ తరగతి విద్యార్థిని దీక్షిత ఎంపిక అయింది. విశ్వం ఎడ్యుటెక్ స్కిల్ మూల్యాంకన సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం కూకట్ పల్లి పిఎన్ఎం హైస్కూల్లో జరిగిన రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల్లో మూడవ స్థానం సాధించి ప్రతిభ కనబర్చింది. రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీల్లో విజయం సాధించిన దీక్షిత జాతీయ స్థాయి పోటీలకు అర్హత పొందింది. జాతీయ స్థాయి అబాకస్ పోటీలకు దీక్షిత అర్హత సాధించిన సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ ఎన్. లోకనాథం, ప్రిన్సిపాల్ హైమావతి, ఉపాధ్యాయులు దీక్షితను అభినందిస్తూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.







## హామీలను మర్చిపోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి: మాజీ మంత్రి హరీష్ రావు

**ఇస్నాపూర్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపు**

**పటాన్ చెరు, ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం):**

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను మర్చిపోయిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి హరీష్ రావు పిలుపునిచ్చారు.ఇస్నాపూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో భాగంగా నిర్వహించిన రోడ్డు షో ర్యాలీలో చిట్కుల్లో ఉన్న 6 వార్డుల కౌన్సిలర్ల అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంలో మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు పాల్గొన్నారు. పటాన్చెరు పార్టీ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు , పార్టీ ఎన్నికల ఇంచార్జి మల్లేపల్లి సోమిరెడ్డి, తెల్లాపూర్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు రాగం దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు ఉమేష్ ,శ్రీశైలం , శ్రీకాంత్ రెడ్డి , నాగ రాజు, చిట్కుల్ మాజీ ఉప సర్పంచ్ విష్ణు వర్ధన్ రెడ్డి, తెల్లాపూర్ పార్టీ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుడ్ల సాగర్, టెలికామ్ బోర్డ్ మాజీ మెంబర్ దయాకర్ రెడ్డి , జిహెచ్ఎంసి సర్కిల్ అధ్యక్షుడు పరమేశ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ రెడ్డి ఇంద్రా రెడ్డి, బొల్లారం శ్రీశైలం,గట్టుపల్లి మల్లేశ్ , నవారి ప్రభాకర్ రెడ్డి, నవారి జైపాల్ రెడ్డి, శ్రీశైలం, కృష్ణ, తలారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రగతి నగర్ 2లో బస్తీ నాయకులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఒక ప్రసిప్రాణం అపాయం

**గాలిపటం కోసం వెళ్ళి ట్రాన్స్ ఫార్మర్ ని పట్టుకొని షాక్కు గురైన ఆరేళ్ల బాలుడు**

**ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ కంచ ఏర్పాటు చేయకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అంటున్న స్థానికులు**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం)**

ప్రగతినగర్ 2 లో ఆదివారం మధ్యాహ్నం సమయంలో గాలిపటం కోసం అని వెళ్లిన ఓ చిన్నారి ట్రాన్స్ ఫార్మర్ పట్టుకోవడంతో షాక్కు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. వివరాల్లోకి వెళితే శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ ప్రగతి నగర్ టు లో పసి ప్రాణం అపాయానికి గురి కావడానికి కారణం బస్తి నాయకులు, అధికారుల నిర్లక్ష్యమే కారణమని స్థానికులు అంటున్నారు. ట్రాన్స్ ఫార్మర్ దిమ్మె రోడ్డుకు అనుకుని ఉండటంతో ఈ అపాయం చోటుచేసుకుందని, కనీసం ట్రాన్స్ ఫార్మర్ దిమ్మె ఎత్తులో ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని, కంచె కూడా ఏర్పాటు చేయలేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదానికి గురైన బాలుడు గాలిపటం కోసం వెళ్లి ట్రాన్స్ ఫార్మర్ ని పట్టుకోవడంతో షాక్ కొట్టి దేహం సగభాగం కాలిందని, ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సంఘటన స్థలానికి చేరుకొని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఇలాంటి సంఘటనలు జరుగుతే తప్ప బస్తి నాయకులు, అధికారులు మేల్కోరా అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని ట్రాన్స్ఫార్మర్ దిమ్మె ను హైట్ లేపి, కంచ వేస్తే ఇలాంటి సంఘటనలు పురావృతం కాకుండా ఉంటాయని ప్రజలు అంటున్నారు.

## ముక్క ముట్టని పెద్ద పులి

**హైదరాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం)**

తూర్పుగోదావరి జిల్లాలో ప్రజలకు హడలెత్తించి.. వారం రోజులపాటు కంటి మీద కొనుక్కు లేకుండా చేసి.. ఫారెస్ట్ అధికారులకు ముప్పు తిప్పలు పెట్టించి ఎట్టకేలకు చిక్కిన పెద్దపులి.. విశాఖలోని యానిమల్ రెస్క్యూ సెంటర్ -ఏ ఆర్ సి సంరక్షణలో ఉంది. ఆపరేషన్ జాక్ సక్సెస్ అయిన తరువాతో తూర్పు గోదావరి జిల్లా కూర్మాపురంలో పులిని విజయవంతంగా బంధించి విశాఖ తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అక్కడ వెటర్నరీ వైద్యుడు యానిమల్ కీపర్ ల ప్రత్యేక పర్యవేక్షణలో పెద్ద పులిని ఉంచారు. అయితే.. స్వేచ్ఛగా అడవుల్లో తిరిగిన పెద్దపులి ఒక్కసారిగా ఫారెస్ట్ అధికారులకు చిక్కి ఎంక్లోజర్ లోకి వెళ్లడంతో.. ఇక్కడి వాతావరణం అలవాటు పడేందుకు కొన్ని రోజుల సమయం పడుతుంది. దీంతో ఏఆర్సి సెంటర్లోకి బోనులో తీసుకొచ్చి ఎన్క్లోజర్ లోకి పంపగానే.. ఒక్కసారిగా పరుగు తీసింది. లోపల గాండ్రిస్తూ అటు ఇటు తిరిగింది. కొంచెం అవకాశం ఉన్నా పారిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్టు కనిపించింది. అయితే.. విశాఖ ఏ ఆర్ సి సెంటర్కు తీసుకు వచ్చిన తర్వాత పెద్దపులికి ద్రవాహారం ఇచ్చారు సంరక్షకులు.

ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా
# కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణ

**ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీతో పేదల చెంతకు ప్రజా పాలన - మంత్రి వివేక వెంకటస్వామి**

**మంత్రి వివేక్ వెంకటస్వామి తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఇస్నాపూర్ మున్సిపాలిటీ కో ఆర్డినేటర్ డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం)**

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఇస్నాపూర్ మున్సిపాలిటీలోని కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పాశమైలారం, ఇస్నాపూర్, రుద్రారం, లక్డారం, చిట్కుల్ కార్నర్ మీటింగ్ లలో రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డా. వివేక వెంకటస్వామి, టి జి ఐఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్, ఇంద్రేశం కోఆర్డినేటర్ పారిజాత నరసింహ రెడ్డి తో కలిసి టీపీసీసీ అధికార ప్రతినిధి, ఇస్నాపూర్ మున్సిపాలిటీ కో ఆర్డినేటర్ డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు వార్డుల



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కావలి పద్మ, రెడ్డి ప్రణీత, కంజర్ల శ్రీవాణి, నీలం కవిత మధు ముదిరాజ్, జ్యోతి సంగన్నగారి, సుంకరి రవీందర్, ముత్యాలు కల్లూరి, పటోళ్ల మాధవి నరేందర్ రెడ్డి, మంజలి అలివేణి, కొత్తగాది హనుమంత్, బురిగారి శోభ, గడ్డం శ్రీశైలం, గౌండ్ల భారతి, గడ్డం బాలమణి, కుమ్మరి నారాయణదాసు, కమ్మి రెడ్డి శరత్ చందర్ రెడ్డి, కేతావత్ వెంకటేష్, మన్నే రాఘవేంద్ర, లచ్చగౌని సరిత సుధాకర్ గౌడ్, జ్యోతి లక్ష్మారెడ్డి, బురిగారి అంజిరెడ్డి, గంగానోల్ల మల్లేశ్వరి, పెద్దబోదుల యాదయ్య, పెలిమేలి యదలక్ష్మి, సందీప్ వర్ధన్ గౌడ్, భూయాన్కర్ నందీశ్వర్ ర్లను భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించబోతోంది. గత బీఆర్ఎస్ పాలనతో పోలిస్తే రాష్ట్రంలో వెయ్యిరెట్ల అభివృద్ధి జరుగుతోంది. గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వంలో పుష్కలంగా నిధులు మంజూరవుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి, మహిళలకు వడ్డీలేని రుణాలు, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి చేస్తున్న కృషి ని ఆయన వివరించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమం, అభివృద్ధి చేయాలనే తలంపుతో ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ ప్రతి ఒక్కరికి సంక్షేమానికి కృషి చేస్తుందని కొనియాడారు. మహా లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ఉచిత బస్ ప్రయాణంతో పాటు పేదలకు గృహ లక్ష్మీ పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామల ప్రజలు పాల్గొన్నారు.



## గండిపేట రిజర్వాయర్‌లో నిర్మాణ వ్యర్థాలను పారబోడానికి యత్నించిన ట్రాక్టర్ ఓనర్ క్రిమినల్ కేసు

**హైదరాబాద్, ఫిబ్రవరి 8(ప్రభాత ఉదయం)**

హైదరాబాద్ నగర ప్రజలకు తాగునీటిని అందించే ప్రధాన వనరు అయిన గండిపేట జలాశయంలో అక్రమంగా భవన నిర్మాణ వ్యర్థాలను పారబోయడానికి యత్నించిన ట్రాక్టర్ ను జలమండలి అధికారులు పట్టుకున్నారు. ఆదివారం హిమాయత్ నగర్ గ్రామం వద్ద ఉన్న ఎఫ్.టి.ఎల్ పాయింట్ నంబర్ 425 వద్ద టూ07ఖవీ9831 అనే నంబర్ కలిగిన ట్రాక్టర్ అక్రమంగా భవన నిర్మాణ వ్యర్థాలను జలాశయంలోకి వదలడానికి యత్నించినట్లు పెట్రోలింగ్ సిబ్బంది గుర్తించారు. విచారణలో, ట్రాక్టర్ డ్రైవర్/ఓనర్ కుమ్మరి గోపాల్ (40) ఈ అక్రమ పనికి పాల్పడినట్లు అంగీకరించారు. ఈ ఘటనకు పాల్పడిన గోపాల్ పై మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేసారు.

**ప్రజలకు జలమండలి విజ్ఞప్తి:**

తాగునీటి వనరులను కలుషితం చేసే ఏ చర్యలనైనా బోర్డు సహించబోదని.. అలంటి వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జలమండలి ఈ సందర్భంగా తెలిపింది.

జలాశయాల పరిసరాల్లో ఎవరైనా అక్రమంగా వ్యర్థాలను పారబోస్తున్నట్లు గమనిస్తే, వెంటనే స్థానిక అధికారులకు లేదా జలమండలి 155313 కస్టమర్ కేర్ నంబర్‌కు సమాచారం అందించాలని బోర్డు కోరుతోంది.



## కాంగ్రెస్ నాయకుడు వినయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**400 మందికి పరీక్షలు, ఉచితంగా మందు ల పంపిణీ**

**ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి**

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం)**

కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు కుక్కల వినయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మహేశ్వర మెడికల్ కాలజీ & హాస్పిటల్స్ వైద్యుల సౌజన్యంతో ఫతేనగర్ గణేష్ టెంపుల్ వద్ద నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఫతేనగర్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ శిబిరం గొప్ప ఉపశమనాన్ని కలిగించింది. ప్రధానంగా షుగర్, బీపీ, ఈసీజీ, టూ–డి ఎకో, గుండె సంబంధిత పరీక్షలతో పాటు జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్, గైనకాలజీ, కంటి పరీక్షలు, కార్డియాలజీ, దంత వైద్య సేవలు, ఈఎన్టీ కన్సల్టేషన్ (చెవి, ముక్కు, గొంతు) నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్, ఫతేనగర్ డివిజన్ ప్రెసిడెంట్ కుక్కల రమేష్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, కొప్పిశెట్టి దినేష్ కుమార్ తోకలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ... ఫతేనగర్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలందరూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరం ద్వారా ఆరోగ్యం పై అవగాహనకు వేదికగా నిలిచిందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని వైద్యుల సలహాలు పొందాలని ఆయన పేర్కొన్నారు. శిబిరంలో మొత్తం 346 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి అలాగే మెరుగైన ఆరోగ్యం కోసం క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరత పై అవగాహన కల్పించారు. పేద, మధ్య తరగతి ప్రజలు, దినసరి కార్మికుల కుటుంబీలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ వైద్య శిబిరాన్ని బిగ్ టీవీ సహకారంతో నిర్వహించినట్లు తెలిపారు. ఇది అందరికీ ఒక వరంలాంటిదే," అని నిర్వాహకులు వినయ్ ముదిరాజ్ అన్నారు. ఫతేనగర్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు పెద్ద ఎత్తున ఉచిత వైద్య సేవలు అందించడం ఎంతో సంతోషానిచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర మెడికల్ కాలజీ & హాస్పిటల్స్ వైద్యుల డా. చందన్, శ్వేత, కావ్య వారి సిబ్బందితో హాజరై ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు హమీద్ భాయ్, సర్పంచ్ అనిల్, క్యాసరాజు, వరాల స్వామి, వెల్డింగ్ నర్సింగ్ ఇతరులు పాల్గొన్నారు.

## గడ్డపోతారంలో బిఆర్ఎస్ పార్టీ భారీ రోడ్ షో

**బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి చిరునామా: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**

**పటాన్ చెరు, ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం):**



అభివృద్ధి పనులు జరగాలంటే బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడం ఒకటే మార్గం అని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా రోడ్ షో నిర్వహించారు. ఆదివారం గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని ఆరు కౌన్సిల్ వార్డులకు సంబంధించిన పోటీదారులతో కలిసి ఎమ్మెల్సీ భారీ రోడ్ షో నిర్వహించారు. 1,2,3,4,14,15 వార్డు కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఆయన ప్రచార రథంతో రోడ్ షో నిర్వహించారు. కార్యక్రమంలో పటాన్ చెరువు బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి ఆదర్శ్ రెడ్డి, జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాశ్ చారి, కౌన్సిలర్ అభ్యర్థులు పులిగిల్ల శ్రీనివాస్, నీరుడి ప్రభావతి, మద్దూరి కార్తీక్, మద్దూరి మమత, కె భాగ్యలక్ష్మి, నారబోయిన శాంతమ్మలు ఉన్నారు



## శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో క్యాన్సర్ పేషెంట్స్‌కి అన్నదానం

**ముఖ్యఅతిథిగా హాజరైన శేర్లింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం)**

శివానంద రెహబిలిటేషన్ హోమ్ లోని కుమిడిని దేవి హాస్పిస్ లో కాన్సర్ పేషెంట్స్ కి శ్రీ సత్య సాయి సేవ సమితి భాగ్యనగర్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరై క్యాన్సర్ పేషెంట్స్ కి అన్నసంతర్పణ చేశారు. అనంతరం ఎర్రబెల్లి సతీష్ రావు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో జరపాలని ఆయన ఆకాంక్షించారు.



మాట్లాడుతున్న మారబోయిన పాండు

## 15వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి విజయం దిశగా ప్రయాణం

**గ్యాస్ పొయ్యి గుర్తు కు ఓటేసి గెలిపించాలని..**

**అభ్యర్థి మారబోయిన పాండు జోరుగా ప్రచారం....**

**డప్పు చప్పుళ్లతో, మహిళాల కోలాటాలతో హంగు ఆర్భాటాలతో ప్రచారం**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 08(ప్రభాత ఉదయం):**

జనగామ మున్సిపల్ ఎన్నికలలో 15వ వార్డు లో స్వతంత్ర అభ్యర్థి విజయం దిశగా ప్రయాణిస్తున్నాడు. కౌన్సిలర్ అభ్యర్థి గా తాజా మాజీ కౌన్సిలర్ మారబోయిన పాండు ఆదివారం స్థానిక వార్డు చామన్ సెంటర్ లో పెద్ద ఎత్తున డప్పు చప్పుళ్లతో, మహిళాల కోలాటాలతో హంగు ఆర్భాటాలతో భారీ ర్యాలీ తీసి వార్డు మొత్తం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి మారబోయిన పాండు మాట్లాడుతూ గత 5 సంవత్సరాలు కౌన్సిలర్ గా ఉండి, వార్డు ప్రజల సమస్యలే నా సమస్యలుగా భావించి 24 గంటలు మీ వెంటనే ఉన్నానని, వార్డు ప్రజలకు ఎ ఆపద వచ్చిన, మంచైనా, చెడైనా మీలో ఒకడిగా ఉంటూ ఉన్నాను. ఈసారి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నాను. నాకు కేటాయించిన గ్యాస్ స్టవ్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి, ఆదరించి, దీవించి ఆశీర్వదించి, మరోసారి జనగామ మున్సిపాలిటీ కి పంపాలని ఓటర్లను వేడుకున్నాడు. ఈ కార్యక్రమం లో చేగుల యాదగిరి, సానిక ఐలయ్య, గట్టుపల్లి బాలస్వామి, గంగారబోయిన స్వామి, మలుగా శివాలక్ష్మి, గ్యాదరి ముత్తమ్మ, సిఎచ్ సత్తమ్మ, మునిగే సువార్త, పెద్ద ఎత్తున మహిళాలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.




## మహావీర్ నగర్‌లో డ్రైనేజీ సమస్యతో ప్రజల ఇక్కట్లు

**అధికారుల సమన్వయంతో సమస్యను పరిష్కరించిన కాంగ్రెస్ నాయకుడు జిల్లా గణేష్**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోగల మహావీర్ నగర్ లోని డ్రైనేజి సమస్య స్థానిక శాసనసభ సభ్యులు, పీఏసీ ఛైర్మన్ గాంధీ కి పిర్యాదు చేయగా వారి ఆదేశానుసారం స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ యూ జి డి అధికారుల సమన్వయంతో మ్యాన్ హోల్స్ లో పేరుకుపోయిన సిల్ట్ మోత్తం తొలగించి సమస్యని పరిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఏ సమస్యఅయిన మా దృష్టికి గాని లేక మా నాయకుల దృష్టికి తీసుకు వచ్చినచో కచ్చితంగా ఆ సమస్య పరిష్కరించే విదంగా చర్యలు తీసుకుంటామని జిల్లా గణేష్ నేత అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మల్లేష్, హరీష్, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా మల్లన్న స్వామి కళ్యాణం

**పటాన్ చెరు, ఫిబ్రవరి 8 (ప్రభాత ఉదయం):**

మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపైనా ఉండాలని విస్కబాయి హనుమంత రెడ్డి అన్నారు. బొల్లారం డివిజన్లోని మల్లన్న బస్తీలోని మల్లన్న ఆలయంలో మల్లన్న జాతర ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో మూడవ రోజు మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వాహకుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిపించారు. మల్లన్న స్వామికి వారు పట్టుబట్టలు సమర్పించి కళ్యాణాన్ని జరిపించారు. అనంతరం అగ్నిగుండాల కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. జాతర ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మల్లన్న జాతరతో బొల్లారం డివిజన్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ జాతరలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమాన్ని విస్కబాయి హనుమంత రెడ్డి నేతృత్వంలో నిర్వహించగా వి.నారాయణరెడ్డి, వి.చంద్రా రెడ్డి, వి.మాధవరెడ్డి, వి.రాజేందర్ రెడ్డి, వి.యాదిరెడ్డి, వి.వేణుపాల్ రెడ్డి, వి.వరప్రసాద్ రెడ్డి, వి.ప్రవీణ్ రెడ్డి, వి.విష్ణువర్ధన్ రెడ్డి, అంతిరెడ్డి గారి బాల సుబ్రహ్మణ్యం రెడ్డి, అంతిరెడ్డి గారి అనిల్ కుమార్ రెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608